COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
**GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA**



**ANNAMAYYA DT.**

# NEWS LETTER

## GOVERNMENT DEGREE COLLEGE

## RAJAMPETA

NOVEMBER
2025

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF NOVEMBER 2025

“NEWS PAPERS  ARE THE WORLD’S MIRRORS”



డా.బి.పురుషోత్తమ్,M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్




కళాశాల అధ్యాపక సిబ్బంది

# విషయ సూచిక

| సంపాదక వర్గం | నెల<br>నవంబర్ | సంవత్సరం<br>2025 |
|---|---|---|
| డా.బి.పురుషోత్తం,<br>ప్రిన్సిపాల్,<br>ప్రధాన సంపాదకులు.<br><br>యమ్.జయచంద్ర బాబు,<br>IQAC కోఆర్డినేటర్, గణితం ఉపన్యాసకులు.<br><br>శ్రీ చాన్ బాష,<br>ఆంగ్లోపన్యాసకులు,<br>ఆంగ్ల సంచిక సంపాదకులు.<br><br>శ్రీ బి.నాగరాజ,<br>అధ్యాపకులు, తెలుగు విభాగం.<br>తెలుగు సంచిక సంపాదకులు.<br><br>శ్రీ నరేష్ బెహేరా,<br>అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం,<br>శిరీష 1st BCom(C.A.)<br>విద్యార్థి కన్వీనర్ | **Contents** | **Page No:** |
| | 1.సిబ్బంది విజయాలు<br>(అవార్డులు మరియు విజయాలు) | 05 |
| | 2.విద్యార్థుల విజయాలు<br>(అవార్డులు మరియు విజయాలు) | |
| | 3.ప్రజా సంబంధ విశేషాలు<br>(తరగతి యేతర) | 06 |
| | 4.విషయ విభాగ వార్తలు | 08 |
| | 5.క్రీడలు మరియు NCC సంబంధ<br>కార్యకలాపాలు | |
| | 6. పత్రికా ప్రచురణ వార్తలు | 14 |
| | 7.సాహిత్య విభాగం | 15 |

## నవంబర్ నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం





డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.
ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

**2025 నవంబర్** నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి

| | | | |
|---|---|---|---|
| | నవంబర్ | నవంబర్-26 | |
| |  |  | |
| | **రాష్ట్రావతరణ దినోత్సవం** | **భారత రాజ్యాంగ దినోత్సవం** | |

# సిబ్బంది విజయాలు




స్కిల్ ఇండియా అధ్వర్యంలో నిర్వహించే swayam ఆన్లైన్ పరీక్షలో కళాశాలకు చెందిన కంప్యూటర్ అధ్యాపకులు పండోర నరేష్ బెహెరా గారు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వీరు Introduction to Large Language Models (LLMs) అనే అంశం పై వీరు పరీక్ష వ్రాశారు.




పాండిచేరి విశ్వవిద్యాలయం అధ్వర్యంలో నిర్వహించిన swayam ఆన్లైన్ పరీక్షలో కళాశాలకు చెందిన హిందీ అధ్యాపకులు వి.పార్వతి గారు పాల్గొన్నారు. వీరు "భాషా కృత్రిమ్ బృందిమత్ర ఔర్ అనువాద్" అనే అంశం పై వీరు పరీక్ష వ్రాశారు. ఇందుకుగాను వీరు ప్రసంశా పత్రాన్ని పొందారు.

# ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర విశేషాలు

## 05-11 -2025 కృత్రిమ మేధ పై సిబ్బందికి ఆన్లైన్ తరగతులు







కృత్రిమ మేధ వినియోగం పై ఉన్నత విద్యాశాఖ నిర్వహించన ఆన్లైన్ తరగతులకు కళాశాల సిబ్బంది హాజరయ్యారు. ఈ తరగతులు నవంబర్ మూడవ తేదీ నుండి పన్నెండవ తేదీ వరకు జరిగాయి. ప్రిన్సిపాల్ డా.పురుషోత్తంమ్ గారి తో పాటు సిబ్బంది అందరు శ్రద్ధగా విన్నారు.

## 06-11-2025 యువ విద్యార్థులు ఓటు నమోదు చేయించుకోవాలి







పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని రెవెన్యూ శాఖకు చెందిన వి.సుబ్రహ్మణ్యం గారు పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఓటరు నమోదు పై అవగాహన కలిగించే ఉద్దేశంతో వారు నవంబర్ 6వ తేదీ గురువారం కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడారు. ఓటు ప్రతి పౌరుడి హక్కు అని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని వారు కోరారు. ఆన్లైన్ లో ఎక్కడైనా ఓటరు నమోదు చేసుకోవచ్చునని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.నాగరాజ, యస్.సుబ్బ నరసింహులు పాల్గొన్నారు.

**26-11-2025  భారత రాజ్యాంగ దినోత్సవపు ప్రశంసా పత్రం**



# విషయ విభాగ వార్తలు

## 01-11-2025 జువాలజీ మరియు బోటని విభాగపు విద్యార్థుల విజ్ఞాన, విహార యాత్ర





బోటని మరియు జువాలజి విభాగం అధ్వర్యంలో విజ్ఞాన మరియు విహార యాత్రలో భాగంగా విద్యార్థులు పలు ప్రదేశాలను సందర్శించారు. వీరు తిరుపతి లోని ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రాన్ని మరియు జంతు ప్రదర్శన శాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంతరిక్షంలోని పలు అంశాలు, వన్య మృగాల జీవన శైలిని గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు యస్.భాస్కర్ రావు గారు మరియు డా.యన్.చంద్రమోహన్ గారు నేతృత్వం వహించారు.



## 06-11-2025 కామర్స్ విభాగంచే అథితి ఉపన్యాసం







కామర్స్ విభాగం అధ్వర్యంలో అథితి ఉపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేలు బిజవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలకు చెందిన కామర్స్ విభాగపు అధ్యాపకులు చిలపం ఈశ్వరయ్య గారు "బిజినెస్ మేనేజ్మెంట్ అండ్ ఆర్గనైజేషన్" అనే అంశం పై ఉపన్యసించారు. వారి ఉపన్యాసం వలన విద్యార్థులు పై అంశం పై జ్ఞానాన్ని పొందారు.

## 06-11-2025 యన్.సి.సి. విద్యార్థుల కోసం రక్త నమూనాల గుర్తింపు కార్యక్రమం








కళాశాలలో యన్.సి.సి. విద్యార్థుల కోసం రక్త నమూనాల గుర్తింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం జువాలజీ విభాగం అధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యన్.సి.సి. విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి బ్లడ్ గ్రూప్ లను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది డా.యన్. చంద్రమోహన్ గారు, పి.నరేష్ బెహెరా గారు, బి.సుజాత గారు తదితరులు పాల్గొన్నారు.

## 12-11-2025 జువాలజీ విభాగంచే అథితి ఉపన్యాసం







జువాలజి విభాగానికి చెందిన డా.యస్.చంద్రమోహన్ గారు అథితి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గారి ఆహ్వానం మేరకు అయన నవంబర్ 12వ తేదీ కళాశాలలో అథితి ఉపన్యాసంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని కోడూరు కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.భాస్కర్ రెడ్డి గారు మరియు సిబ్బంది దుశ్శాలువాతో సత్కరించారు.

## 14-11-2025 మధుమేహ వ్యాధి పై ప్రజలకు అవగాహన






ప్రస్తుత కాలంలో మానవ జీవన విధానంలో మార్పుల కారణంగా ప్రజలు మధుమేహ వ్యాధిన పడుతున్నారు. అందువలన ప్రజలకు ఈ విషయమై అవగాహన కలిగించే ఉద్దేశంతో జువాలజి విభాగం ప్రత్యేక ర్యాలీని చేపట్టి ప్రజలకు అవగాహన కలిగించింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి స్థానిక ప్రజలను పలువురను కలిసి మధుమేహంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డా.చంద్రమోహన్ గారు, బి.సుజాత గారు, శివలక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.






## 15-11-2025 గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు







గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని గ్రంథాలయ సిబ్బంది శివలక్ష్మి గారు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వారు విద్యార్థులకు గ్రంథాలయం యొక్క ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు సుభాషిని పాల్గొన్నారు.

## 20-11-2025 ‘చెత్త నుండి సంపద తయారీ కేంద్రం’ సందర్శన







చెత్త నుండి సంపద ఎలా తయారు చెయ్యాలో తెలుసుకొనుటకు కళాశాల జువాలజి విభాగానికి చెందిన విద్యార్థులు “చెత్త నుండి సంపద తయారీ కేంద్రము” ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు కేంద్రం లోని పలు విభాగాలను సందర్శించారు. నశ్వర వ్యర్థాల నుండి ఎరువును తయారు చేసే విధానాన్ని వారు పరిశీలించారు. తడి పొడి చెత్తల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ గురించి వారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సిబ్బంది డా.యన్.చంద్రమోహన్ మరియు బి.సుజాత గారు నేతృత్వం వహించారు.






## 24-11-2025 కంప్యూటర్ విభాగం పోస్టర్ ప్రజెంటేషన్




కంప్యూటర్ పై అవగాహన కలిగిస్తూ కళాశాల విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమం కంప్యూటర్ విభాగం అధ్వర్యంలో జరిగింది. విద్యార్థులు కంప్యూటర్ కు చెందిన వివిధ చిత్రాలను పోస్టర్ లలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సిబ్బంది నరేష్ బెహెరా గారు మరియు వీరారెడ్డి గారి నేతృత్వంలో జరిగింది.

## 26-11-2025 భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ







రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యస్.సి.సి., యస్,యస్,యస్, మరియు రాజనీతి శాస్త్ర విభాగం అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు దేశ రాజ్యాంగం యొక్క గొప్ప తనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రమాణం చేశారు.

## 28-11-202 5  రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు







కళాశాలలో విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు రక్తపు గ్రూపులు తెలుసుకోవడం వలన  అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా రక్త దానం చేయుటకు ఉపయోగకరంగా ఉంటుందని జువాలజీ అధ్యాపకులు డా.చంద్రమోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జువాలజి  విభాగం అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.సుజాత గారు పాల్గొన్నారు.

# పత్రికా ప్రచురణ వార్తలు

## విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్త నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**రాజంపేట, న్యూస్‌టుడే :** ప్రతి విద్యార్థి రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూవాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎన్.చంద్రమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో మొదటి సంవత్సరంలోని 120 మంది విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రక్త గ్రూపు తెలుసుకోవడం ద్వారా ఎవరికైనా అవసరమైనప్పుడు రక్తం ఇవ్వడానికి, అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# సాహిత్య విభాగం

## నెరవేరని కల

### (సరిహద్దు యుద్ధాలు లేని ప్రపంచం)



(సామ్రాజ్యవాదుల ఆలోచనలకు, అధికార దాహానికి సరిహద్దులలోని సైనికులు తమకు సంబంధం లేని వారిని కూడా చంపాల్సి వచ్చింది. అలా మరణించిన అభాగ్యులను చూసి మనసు చలించిన ఒక సైనికుడు ఒక లేఖను రాసి తాను మరణించిన తరువాత తన సమాధి రాతి పైన దానిని ముద్రించాలని కోరి వీర మరణం పొందాడు. బ్రాకెట్లలో ఉన్నవి కూడా సైనికుడి అభిప్రాయాలే. ఆ కవిత్వం మీరూ చదవండి)

**నెరవేరని కల**

నేను తుపాకీ ఎక్కుపెట్టి ఉన్నాను.
నా ఎదురుగా శత్రువు. (నిజానికి ఆతను శత్రువు కాదు.
సామ్రాజ్యవాదులు సృష్టించిన శత్రుత్వం అది.)
ఓ సైనికుడిగా అతన్ని చూసాను.
చాలా కరకుగా చూస్తున్నాడు.
మనిషిగా అతన్ని చూసాను.
అతని కళ్ళలో భీతి, భయం కనిపించాయి.
సైనికుడిగా నా చేతిలోని తుపాకీ పేలింది.
నాలోని మనిషి నాలోని సైనికుడిని ఆపలేకపోయాడు.
గుండు నేరుగా అతని గుండెల్లో దిగింది.
ఆతను నిస్సహాయంగా నన్నే చూస్తూ ఒరిగి పోతున్నాడు.
నాలోని మనిషికి అతను అనేక ప్రశ్నలు సంధిస్తున్నట్లుగా అనిపించింది.
చేతిలో ఆయుధం లేని నన్నెందుకు కాల్చావు.
నేనేమి తప్పు చేశాను.
రేపటి నుండి నా కుటుంబానికి దిక్కెవరు.
అతను నేలకు ఒరిగిపోయాడు.
సైనికుడిగా ఒక శత్రువును అంతం చేశాను.
మనిషిగా నేనే మరణించాను.

ఆ క్షణంలో అతన్ని ఓదార్చాలనిపించింది.

అతని భార్యా, పిల్లల గురించి అడగాలనిపించింది.

అతని బిడ్డల ముందు మోకరిల్లి క్షమాపణ కోరాలనిపించింది.

కానీ అతన్ని చూసి నాలోని మనిషి భీతిల్లాడు.

మా చేతుల నిండా రక్తం. అది శత్రువులదని సామ్రాజ్యం ఘోషించింది.

కాదు మనిషిదని నా మనస్సాక్షికి తెలుసు.

అతని మరణ వేదన ఇప్పటికి నన్ను వెంటాడుతూనే ఉంది.

మేము అసహాయులం. మాపై అసమర్థుల పెత్తనం.

మేమున్నది దురదృష్టవంతులను వేదించడానికి. దుర్మార్గంగా చావడానికి.

సైనుకులకు మనోభావాలు వుండవు.

ఎడారిలో అంతులేని పయనం తప్ప.

యెదలో రేగిన ప్రతి ప్రశ్నని అది దహించి వేస్తుంది.

గొర్రెపిల్లల మౌనం(ఆవేదన) ఎవరికి వినిపిస్తుంది. అది యజమాని ఆజ్ఞలు వినడం తప్ప.

వీర గాధలకు ఇక సెలవు.

నా కోసం ఏ స్వర్గం ఎదురు చూడడం లేదు.

నరకంలో ఒకే పాత్రలో గరళం తాగుతాం.

ఒకే ముళ్ళ పడక పై నిద్రకుపకరిస్తాం.

నెరవేరని ఒకే కలను పంచుకుంటాం.

అదే సరిహద్దు యుద్ధాలు లేని ప్రపంచం.

అదే సరిహద్దు యుద్ధాలు లేని ప్రపంచం.

# GREAT HUMAN BEING A.P.J. ABDUL KALAM



P.Manoj

1ST BA (Economics)

Dr. A.P.J. Abdul kalam, the 11th President of india who was not only a leader but also a Scientist, teacher, nd an inspiration to millions of students around the globe

Dr. A.P.J. Abdul Kalam full Name was Avul Pakir Jainulabdeen Abdul Kalam. He born october 15, 1931, in Rameswaram, Tamil Nadu, india. His Professions Aerospace scientist, Engineer, Author, Teacher, and former.

President of india (2002-2007). His contributions to nation known as the "missile man of India" for his work on ballistic missile and Space technology. Played a key role in India's Pokharn-II nuclear tests (1998). Promoted education, innovation, and Youth empowerment throughout his life.

Kalam was elected as the president of India in 2002 with the support of both the ruling Bharatiya Janatha Party and the then opposition Indian National Congress. He was widely referred to as the "people's president". He engaged in teaching, writing and public service after his presidency. He was a recipient of several awards , including the Bharat Ratna India's highest civilian honour.s

Famous Quotes by Dr. A.P.J. Abdul kolam Dream big, and work hard to turn your dream into reality. "Education gives you wings to fly?" You have Can to dream before your dreams come true?

While delivering a lecture at IIM Shillong Kalam collapsed and died from an apparent cardiac arrest on July 2015.